క్లుప్తంగా

పనులను సద్వినియోగం చేసుకోండి



పనులను పరిశీలిస్తున్న సర్పంచ్

సి.బెళగల్: ప్రజలు ఉపాధిహామీ పనులను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సర్పంచ్ పాండురంగన్న సూచించారు. సోమవారం గ్రామంలోని క్రిష్ణదొడ్డి గ్రామ దారిలో కొండపై జరుగుతున్న ఇంకుడు గుంతల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పనుల దగ్గర వసతులు, సౌకర్యాలను కూలీలను అడిగి తెలుసుకున్నారు. కాగా గ్రామస్తులు ఉపాధి పనులకు వచ్చి దినసరి వేతనం రూ.272లు వచ్చేలా కొలతలతో పనులు చేసుకోవాలని సూచించారు.

4 నుంచి విగ్రహ ప్రతిష్టోత్సవాలు

ఓర్వకల్లు: మండలంలోని నన్నూరు గ్రామ శివారులో చింతలముని స్వామి దేవస్థానంలో ఈనెల 4, 5 తేదీలలో శ్రీలక్ష్మీ సమేత మద్దిలేటి నరసింహస్వామి ఉత్సవ మూర్తుల విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ఉంటాయని ఆలయ నిర్వాహకులు తెలపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు.

4న ఎద్దుల బండలాగుడు పోటీలు

ఓర్వకల్లు: మండలంలోని కొమరోలు గ్రామంలో ఈనెల 4న రాష్ట్రస్థాయి ఎద్దుల బండలాగుడు పోటీలు నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త మధుసూదన్‌రెడ్డి తెలిపారు. గ్రామంలోని శ్రీలక్ష్మీవెంకటేశ్వరస్వామి తిరునాల సందర్భంగా నిర్వహిస్తున్న పోటీలలో గెలుపొందిన ఎద్దుల యజమానులకు తొలి ఐదు స్థానాలకు వరుసగా రూ.50 వేలు, రూ.40 వేలు, రూ.30 వేలు, రూ.20 వేలు, రూ.10 వేల చొప్పున నగదు బహుమతులు ప్రదానం చేయనున్నట్లు చెప్పారు. 9441401267, 8096590147 నంబర్లకు ఫోన్ చేసి రూ.1000 ప్రవేశ రుసుం చెల్లించి పేర్లు నమోదు చేసుకోవాలన్నారు.

రోడ్డుపై సొంతంగా మరమ్మతులు



రోడ్డుపై గ్రావెల్ వేసుకున్న దృశ్యం

కల్లూరు: మండలంలోని బస్తిపాడు ఎస్సీ కాలనీ వాసులు రోడ్డుకు సొంతంగా మరమ్మతులు చేసుకున్నారు. వర్షపు నీరు రోడ్డుపై నిలిచి నడిచేందుకు తీవ్ర ఇబ్బందిగా ఉండటంతో కొంతమంది స్థానికులు కలిసి గ్రావెల్ వేసుకున్నారు.

అర్జీల స్వీకరణ



తహసీల్దార్‌కు అర్జీ ఇస్తున్న ప్రజలు

సి.బెళగల్: స్పందన కార్యక్రమం ద్వారా తహసీల్దార్ శివశంకర్‌నాయక్ సోమవారం అర్జీలు స్వీకరించారు. తమ పొలానికి దారి సమస్య ఉందని, పరిష్కరించి న్యాయం చేయాలని కంబదహాల్ రైతు షరీక్ వినతి పత్రం ఇచ్చారు. అదే గ్రామానికి చెందిన మరో రైతు నరసింహుడు తన పొల ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని అర్జీ ఇచ్చారు. అలాగే రేషన్‌కార్డు, పింఛన్, ఇళ్ల స్థలాల సమస్యలపై పలువురు అర్జీలు ఇచ్చారు. వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని తహసీల్దార్ బాధితులకు హామీ ఇచ్చారు. స్పందన కార్యక్రమంలో ఈఓఆర్డీ సందీప్, ఏఓ మల్లేష్‌కుమార్, ఆర్‌డబ్ల్యూఎస్, విద్యుత్ ఏఈలు గోనేనాయక్, సుకుమార్, వీఆర్వోలు పాల్గొన్నారు.

జొన్నల పంపిణీ



జొన్నలను పంపిణీ చేస్తున్న అధికారులు, నాయకులు

గడివేముల: రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి కిలో బియ్యం బదులు కిలో జొన్నలను పంపిణీ చేస్తామని డిప్యూటీ తహసీల్దార్ మాధవ తెలిపారు. సోమవారం బిలకలగూడూరులో జరుగుతున్న రేషన్ బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పరిశీలించారు. రేషన్‌బియ్యంతో పాటు ఉచితంగా కిలో జొన్నలను ఈనెల నుంచి అందిస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ తలారి బాలచెన్ని, సింగిల్‌విండో చైర్మన్ పోగుల చంద్రశేఖరరెడ్డి, వీఆర్వోలు పాల్గొన్నారు.

అకాల వర్షం..అపార నష్టం



కరిమద్దెల గ్రామంలో అకాలవర్షానికి తడిసిన మిరప

గడివేముల: మండల పరిధిలోని సోమవారం తెల్లవారుజామున కురిసిన వర్షానికి పంటదిగుబడులు దెబ్బతిన్నాయి. గడివేములతో పాటు పెసరవాయి, కరిమద్దెల, గడిగరేవుల గ్రామాల రైతులు పంట దిగుబడులు కల్లాల్లోనే ఆరబెట్టుకున్నారు. తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి మొక్కజొన్న, మిరప దిగుబడులు తడిసిపోయాయి. తడిసిన పంటలను ఏఓ హేమసుందర్‌రెడ్డి, వ్యవసాయ సిబ్బంది పరిశీలించారు.



ఆరబెట్టిన మొక్కజొన్న పంట దిగుబడిపై నిల్వ ఉన్న వర్షపు నీటిని తొలగిస్తున్న దృశ్యం

ఇరుక్కుపోయిన వాహనాలు

కోడుమూరు – ఎమ్మిగనూరుకు రహదారిలో వర్కూరు తుమ్మలవాగు వద్ద బురదలో వాహనాలు ఇరుక్కుపోవడంతో ట్రాఫిక్ స్తంభించింది. వాగుపై వంతెన నిర్మిస్తుండడంతో వాహనాలు వెళ్లేందుకు కాంట్రాక్టర్ పక్కనున్న పొలంలో ఎర్రమట్టి రోడ్డు వేశాడు. వర్షాలకు అదికాస్తా గుంతలమయంగా మారి నీళ్లు చేరడంతో ట్రాక్టర్‌తో పాటు, మరో వాహనం ఇరుక్కుపోయాయి. దీంతో భారీగా వాహనాలు నిలిచిపోయాయి. పోలీసులు అక్కడికి చేరుకుని నిర్మాణంలో ఉన్న వంతెనపై కొంతమేర మట్టి వేయించి వాహనాలను మళ్లించి రాకపోకలకు పునరుద్ధరించారు.

● గూడూరు: పట్టణంలో ఆదివారం రాత్రి భారీ వర్షం కురిసింది. 58.6 మి.మీ. వర్ష పాతం నమోదైనట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. మండలంలో నాలుగు రోజులుగా కురిసిన వానల వల్ల రైతులు వ్యవసాయ పనులు ప్రారంభించారు.

కూలిన మట్టి మిద్దె

కోడుమూరు రూరల్: మండలంలోని అమడగుంట్ల గ్రామంలో ఆదివారం అర్ధరాత్రి కురిసిన వర్షాలకు రామనాయుడి మట్టి మిద్దె కూలిపోయింది. కుటుంబ సభ్యులందరూ ఇంట్లో నిద్రిస్తుండగా కూలుతున్న సమయంలోనే అప్రమత్తమై బయటకు రావడంతో ప్రమాదం తప్పింది. పంచాయతీ కార్యదర్శి శంకరమ్మ, రెవెన్యూ అధికారులు సోమవారం ఇంటిని పరిశీలించారు.



వర్షాలకు అమడగుంట్ల గ్రామంలో కూలిపోయిన మట్టి మిద్దె



పాణ్యం ఆసుపత్రి వద్ద నేలకూలిన చెట్టు

గాలి, వాన బీభత్సం

పాణ్యం: మండలంలో గాలి, వాన బీభత్సం సృష్టించింది. సోమవారం తెల్లవారుజామున ఎడతెరపి లేకుండా వర్షం కురిసింది. వాగులకు పెద్ద ఎత్తున వరదనీరు చేరింది. ప్రభుత్వ ఆసుపత్రి వద్ద గాలి ధాటికి చెట్టు కూలిపోయింది. అక్కడక్కడా స్తంభాలు నేలకొరిగి పలు చోట్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

● కల్లూరు: మండలంలో ఆదివారం అర్ధరాత్రి నుంచి జోరువాన కురిసింది. దీంతో గ్రామాల్లోని రోడ్లు, వీధులన్నీ జలమయమయ్యాయి. వాగులు, వంకలు పొంగి ప్రవహించాయి. ఎగువ ప్రాంతాల్లో కూడా వర్షం పడటంతో హంద్రీ నదికి భారీగా నీరు వచ్చింది. వారం రోజుల్లోనే రెండోసారి వర్షం కురవడంతో ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



మహిళ సమస్య వింటున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

● ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి

కల్లూరు: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. సోమవారం కల్లూరు అర్బన్ 41వ వార్డు 108వ వార్డు సచివాలయం పరిధిలోని వీకర్‌సెక్షన్ కాలనీలో స్థానిక కార్పొరేటర్ శ్వేతారెడ్డి ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం నుంచి పొందిన సంక్షేమ పథకాలను వివరిస్తూ క్యాలెండర్లు పంపిణీ చేశారు. వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పథకాలను, ప్రభుత్వ సమాచారాన్ని సకాలంలో అందిస్తున్నా, లేదా అని ఆరా తీశారు. గత ప్రభుత్వంలో ఏదైనా పథకం రావాలంటే జన్మభూమి కమిటీ సిపారసులతో పాటు నాయకుల అండదండలు కావాల్సి వచ్చేదన్నారు. ప్రస్తుతం ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకు, కులాలకు, మతాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. కరోనా మహమ్మరి ప్రభావంతో రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితులు బాగాలేకున్నా పేదల అభ్యున్నతి కోసం పథకాలను కొనసాగించారన్నారు. ప్రజారంజక పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆదరించాలన్నారు.

కార్మికుల సంక్షేమమే ముఖ్యం

కార్మికుల సంక్షేమమే ముఖ్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎమ్మెల్యే కాటసాని అన్నారు. సోమవారం కార్మికుల దినోత్సవం సందర్భంగా హనుమాన్ కాటా సమీపంలోని వైఎస్సార్‌టీయూ, రక్షణ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో కార్మిక జెండా ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆటో కార్మికుల సంక్షేమ కోసం ప్రభుత్వం వాహనమిత్ర పథకం కింద ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో డీఏఏబీ చైర్మన్ మహేశ్వర్‌రెడ్డి, కార్పొరేటర్ శ్రీనివాసులు, డి.లక్ష్మికాంతరెడ్డి, పి.శారద, కల్లూరు జెడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు గోపాల్‌రెడ్డి, సాగర్, రాజు, భాస్కర్‌రెడ్డి, మాబుసా, రమణారెడ్డి, ఎల్లయ్య, గంగులు, మాధవస్వామి, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

గడప గడపకూ సంక్షేమ ఫలాలు

● కోడుమూరులో గడప గడప మన ప్రభుత్వంలో పాల్గొన్న ఎమ్మెల్యే



పథకాలను లబ్ధిదారుడికి వివరిస్తున్న ఎమ్మెల్యే డా.సుధాకర్

కోడుమూరు రూరల్: ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు పార్టీలకతీతంగా గడప గడపకు చేరుతున్నాయని కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ తెలిపారు. సోమవారం గ్రామ సచివాలయం-4 పరిధిలోని కాలనీల్లో ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. నాలుగేళ్ల కాలంలో సంక్షేమ పథకాల అమలు తీరు, ప్రజలెదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ కాలనీల్లో సీసీ రోడ్లు, మురుగునీటి కాల్వలు వేయాలని, జగనన్న గృహ నిర్మాణ పథకం కింద ఇళ్లు మంజూరు చేస్తే పాత ఇంటి స్థానంలో కొత్త ఇళ్లు నిర్మించుకుంటామని మెయిన్ బజార్, కల్లు పెంటవీధి కాలనీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన ఆయన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయా శాఖల అధికారులకు సూచించారు.

తుమ్మలవాగు పరిశీలన

ఎమ్మిగనూరు రోడ్డులోని వర్కూరు వద్ద తుమ్మలవాగుపై నిర్మిస్తున్న వంతెనను ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్ పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ తుమ్మలవాగుపై వంతెన లేక చిన్నపాటి వర్షాలకే రోడ్డుపైకి వర్షపు నీరు చేరి కోడుమూరు మీదుగా ఆదోని, ఎమ్మిగనూరు లకు వెళ్లేందుకు దారి లేక వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడేవారని, అయితే తమ ప్రభుత్వం వాహనదారుల ఇబ్బందులు తీర్చేందుకు రూ.2.30 కోట్లతో వంతెన నిర్మాణానికి శ్రీకారం చుట్టిందన్నారు. పనులు ప్రారంభించిన 6 నెలల్లోనే వంతెన నిర్మాణం పూర్తి చేసి వాహనదారుల కష్టాలు తీర్చామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాసులు, ఏఓ రవిప్రకాష్, డీ టీ రామాంజనేయులు, ఎంఈఓ అనంతయ్య, ఏఈ లు, గంగరాజు, ప్రసాద్, ఈఓఆర్డీ మంజుల, ఈఓ అజయ్‌భాస్కర్, గోరంట్ల సర్పంచు బాలక్రిష్ణ, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ షాకీర్‌బాషా, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయ్‌యాదవ్, స్థానిక నాయకులు రాజశేఖరరెడ్డి, ప్రభాకర్, ప్రతాప్‌రెడ్డి, ఏకాంబరం, కొలుట్ల, బలరాం, మల్లేష్, అయ్యప్ప పాల్గొన్నారు.

మందుబాబులకు జైలు శిక్ష

కర్నూలు: డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడిన వాహనదారులకు రెండు రోజుల పాటు జైలు శిక్ష విధిస్తూ ఎక్సైజ్ కోర్టు న్యాయమూర్తి తీర్పు చెప్పారు. కర్నూలు శివారులోని సుంకేసుల రోడ్డులో సంజీవని హాస్పిటల్ వద్ద ట్రాఫిక్ డీఎస్పీ నాగభూషణం ఆధ్వర్యంలో డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు. కర్నూలుకు చెందిన కురువ రామకృష్ణ, టి.యుగంధర్, పి.మాబాషా, ఎ.నాగరాజు, సుధీర్ బాబు, శ్రీకాంత్, రవి, సురేంద్ర, హుసేనయ్య, శివకుమార్, కార్తీక్ గౌడ్, నాగరాజు, మద్దిలేటి, సర్వేష్ తదితరులు మద్యం తాగి వాహనం నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డారు. సోమవారం వారిని ఎక్సైజ్ కోర్టులో హాజరుపర్చగా రెండు రోజుల పాటు జైలు శిక్ష విధిస్తూ జడ్జి తీర్పు చెప్పారు. దీంతో వారిని పంచలింగాల దగ్గర జిల్లా జైలులో అప్పగించారు.

ముగిసిన రగ్బీ పోటీలు

కర్నూలు (టౌన్): రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీల్లో విజేతలుగా నెల్లూరు (బాలురు), అనంతపురం (బాలికలు), కర్నూలు (బాలురు) జట్లు నిలిచాయి. నగర శివారులోని స్థానిక ఆదర్శ విద్యా మందిర్ క్రీడా మైదానంలో రెండు రోజులుగా జరుగుతున్న 8వ రాష్ట్ర స్థాయి రగ్బీ చాంపియన్‌షిప్ పోటీలు సోమవారం సాయంత్రం ముగిశాయి. ఫైనల్ పోటీల్లో తూర్పు గోదావరి జట్టుపై 10–5 గోల్స్‌తో నెల్లూరు జట్టు, బాలికల విభాగంలో ప్రకాశం జట్టుపై 5–2 గోల్స్‌తో అనంతపురం జట్టు విజేతలుగా నిలిచాయి. మూడవ స్థానం కోసం జరిగిన పోటీల్లో కృష్ణా జిల్లా జట్టుపై 10–6 గోల్స్ చేసి కర్నూలు జట్టు విజయం సాధించింది. ఆదర్శ విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ హరికిషన్, రాష్ట్ర రగ్బీ సంఘం కార్యదర్శి బొల్లవరం రామాంజనేయులు పాల్గొని విజేతలకు ట్రోఫీలు అందజేశారు.

తల్లి నిరాకరించిందని...

కర్నూలు: కర్నూలు నగరం కొత్తపేటలో కూతురు దగ్గర ఉంటున్న తల్లి తన ఇంటికి రావడానికి నిరాకరించినందుకు శ్రీరామ్‌నగర్‌లో నివాసముంటున్న షేక్ అఫ్రోజ్ ఖాన్ (57) పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. ఈయన లారీ డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగించేవాడు. గత నెల 29వ తేదీన కొత్తపేటకు వెళ్లి తల్లిని తన ఇంటికి రమ్మని పిలువగా ఆమె నిరాకరించింది. అక్కడే పురుగుల మందు తాగి సొమ్మసిల్లి పడిపోయాడు. కుటుంబ సభ్యులు వెంటనే ప్రభుత్వాసుపత్రిలో చేర్పించి వైద్య చికిత్సలు చేయించగా కోలుకోలేక సోమవారం ఉదయం మృతిచెందాడు. రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రక్షణ గోడ నిర్మించాలి

పాణ్యం: మండల పరిధిలోని తమ్మరాజుపల్లె ప్రభుత్వ పాఠశాలకు రక్షణ గోడ, వంట గది నిర్మించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రతాప్, కార్తీక్, మధు సోమవారం తహసీల్దార్ మల్లికార్జునరెడ్డికి వినతి పత్రం అందించారు. రక్షణ గోడ లేకపోవడంతో ఆకతాయిలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మార్చుకుంటున్నారని, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి రక్షణ గోడ నిర్మించాలని కోరారు.

3న నీటి సరఫరా బంద్

కర్నూలు(టౌన్): ఈనెల 3 వ తేదీ నగరపాలక సంస్థ పరిధిలోని వెంకటరమణ కాలనీలో 500 ఎంఎం పైపులైన్‌కు ఇంటర్ కనెక్షన్ పనులు చేపడుతున్నందున పలు కాలనీలకు మంచినీటి సరఫరా బంద్ చేస్తున్నట్లు నగరపాలక కమిషనర్ భార్గవ్‌తేజ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలాజీనగర్, బంజారా కాలనీ, మమతానగర్, పోస్టల్ కాలనీ, కొండారెడ్డి నగర్, అంబేడ్కర్ నగర్, సోనియా గాంధీనగర్, వెంకటరమణ కాలనీ, లేబర్ కాలనీ, శ్రీకృష్ణా కాలనీ, కప్పల్ నగర్, నిర్మల్ నగర్, వాసవీ నగర్, ఉమామహేశ్వర్ నగర్, ముజఫర్ నగర్, పోలీసు కాలనీ, రాఘవేంద్రనగర్, షరీఫ్ నగర్, ఉద్యోగ్ నగర్, అబ్బాస్‌నగర్, క్రిష్ణనగర్ (వార్డులు 26,27,29,30, 31, 32, 34, 35,36,39,40,44, 45) లలో మంచి నీటి సరఫరా ఉండదని తెలిపారు. నగర ప్రజలు నీటిని పొదుపుగా వాడుకుని సహకరించాలని తెలిపారు.

ఠంచన్‌గా పింఛన్



కరిమద్దెల గ్రామంలో వృద్ధురాలు సావిత్రమ్మకు పింఛన్ అందిస్తున్న వలంటీర్ లోకేశ్వర్‌రెడ్డి



గడిగరేవుల గ్రామంలో ఉశేన్‌కు పింఛన్ అందిస్తున్న వలంటీర్ శ్రీనివాసులు

గడివేముల: నెల ఒకటో తేదీనే పెన్షనర్లకు పింఛన్ సొమ్మును ప్రభుత్వం అందజేసింది. వృద్ధాప్య, వితంతు, దివ్యాంగ తదితర పింఛన్లను సోమవారం వలంటీర్లు లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్ సొమ్మును అందజేశారు. మండలంలో 5,645 మంది పెన్షనర్లు ఉండగా మొదటి రోజే 4,396 మందికి(77.87 శాతం) పింఛన్ అందజేసినట్లు ఎంపీడీఓ శివమల్లేశ్వరప్ప తెలిపారు.

● కల్లూరు: వలంటీర్లు ఉదయం నుంచి ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. సాయంత్రానికి మండలంలో 81 శాతం మందికి పింఛన్లు పంపిణీచేసినట్లు అధికారులు తెలిపారు. మండలంలో 8,194 మంది పెన్షన్‌దారులు ఉండగా మొదటిరోజు 6,641 మందికి పంపిణీ చేసినట్లు చెప్పారు.

● గూడూరు: పట్టణంలో సోమవారం తెల్లవారుజామునే ఇంటింటికీ వెళ్లి వలంటీర్లు పింఛన్‌లు అందించారు. పట్టణంలో 2,230 మంది పెన్షన్‌దారులుండగా మొదటి రోజు 1,911 మందికి పింఛన్ సొమ్ము అందించారని మున్సిపల్ కమిషనర్ ప్రసాద్‌గౌడ్ తెలిపారు.

● కర్నూలు (న్యూటౌన్): మండలంలోని 10,004 పెన్షనర్లు ఉండగా మొదటి రోజు 76 శాతం మందికి పింఛన్ల పంపిణీ చేశామని ఎంపీడీఓ ఎస్ భాస్కర్ నాయుడు తెలిపారు.

అర్జీలకు పరిష్కారం చూపాలి

కర్నూలు కల్చరల్: స్పందన అర్జీలకు మొక్కుబడిగా కాకుండా నాణ్యతతో కూడిన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ నుంచి స్పందన అర్జీల పరిష్కారం, హౌసింగ్ అంశాలపై జిల్లా అధికారులు, వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మండల స్థాయి అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్జీదారుడు అడిగిన విషయాన్ని స్పష్టంగా చెప్పకపోవడంతో రీఓపెన్ అవుతున్నాయని, ప్రారంభంలోనే వాటికి సరైన పరిష్కారం చూపించి క్లోజ్ చేయాలన్నారు. గత నాలుగు నెలలుగా రీఓపెన్ అయిన ప్రతి ఒక్క అర్జీని, దానికి ఇచ్చిన ఎండార్స్‌మెంట్‌ను మంగళవారం జిల్లా సమీక్షా కమిటీ అనంతరం అధికారులు తనిఖీ చేయాలన్నారు. అలాగే రెవెన్యూ సమస్యలను తహసీల్దార్లు బాధ్యతగా డిస్పోజ్ చేయాలన్నారు. ఇకపై ప్రతి సోమవారం ఫిర్యాదుల పరిష్కారాన్ని తాను చెక్ చేస్తానని కలెక్టర్ స్పష్టం చేశారు. స్టేజ్ కన్వర్షన్‌లో వెనుకబడి, ఒక లక్ష రూపాయల కంటే తక్కువ ఖర్చు చేసిన గూడూరు, చిప్పగిరి, సి.బెళగల్, కోడుమూరు, నందవరం హౌసింగ్ ఏఈలు, డీఈలపై చర్యలు ఎందుకు తీసుకోకూడదు అని హౌసింగ్ పీడీ వెంకటనారాయణ ప్రశ్నించారు. వెంటనే వారికి మెమోలు జారీ చేయాలని ఆదేశించారు. సమావేశంలో జేసీ నారపురెడ్డి మౌర్య, జెడ్పీ సీఈవో నారసరెడ్డి, పీఆర్ ఎస్ఈ సుబ్రహ్మణ్యం,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

4న నృసింహ చతుర్ధశి మహోత్సవం

కర్నూలు కల్చర ల్: భగీరథ కాంప్లెక్స్‌లోని జగన్నాథ మందిరంలో ఈనెల 4న నృసింహ చతుర్థశి మహోత్సవం నిర్వహిస్తున్నట్లు ఇస్కాన్ బాధ్యులు రామకృష్ణ ప్రభు తెలిపారు. ఉదయం జగన్నాథ స్వామికి ప్రత్యేక నృసింహ అలంకారం, హరినామ సంకీర్తన జప యజ్ఞం, సాయంత్రం తులసి హారతి, గౌరా హారతి, తులసి అర్చన, 56 రకాల ఆహార పదార్థాలతో చప్పన్ భోగ నివేదన కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు.

మల్టీ టాస్కింగ్ పరీక్షలు

కర్నూలు కల్చరల్: స్టాఫ్ సెలక్షన్ కమిషన్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రెనింగ్ పరీక్షలు మంగళవారం నుంచి ఈనెల 19వ తేదీ వరకు మొదటి విడత, జూన్ 13 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించనున్నారు. కండక్ట్ ఆఫ్ మల్టీ టాస్కింగ్, హవల్దార్ పరీక్షలు జరగనున్నాయి. పరీక్షలు ప్రతి రోజు మూడు విడతల్లో ఉదయం 9 నుంచి 10.30 గంటలు, మధ్యాహ్నం 12 నుంచి 1.30 గంటల వరకు, 3.30 నుంచి 5 గంటల వరకు మూడు షిఫ్ట్‌ల్లో జరగనున్నాయి.

కరాటే శిక్షణ శిబిరం ప్రారంభం

కర్నూలు (టౌన్): నగరంలోని స్థానిక స్పోర్ట్స్ అథారిటీ ఔట్‌డోర్ స్టేడియంలో వేసవి కరాటే శిక్షణ శిబిరం ప్రారంభించినట్లు కరాటే కోచ్ కోలా ప్రతాప్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి రోజు సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల వరకు ఉంటుందని బాల బాలికలు ఈ శిక్షణ శిబిరంలో పాల్గొనవచ్చని తెలిపారు. వివరాలకు 9398269016 సెల్ నెంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

ఘనంగా మేడే ఉత్సవాలు



కోడుమూరులో ర్యాలీ నిర్వహిస్తున్న సీపీఐ, ఏఐటీయూసీ, ప్రజాసంఘాల నేతలు

కోడుమూరు: ప్రపంచ కార్మికుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం కోడుమూరులో సీపీఐ, సీపీఎం, ఏఐటీయూసీ, సీఐటీయూ కార్మిక, ప్రజా సంఘాల నాయకులు, కార్మికులు వాడవాడలా ఎర్ర జెండాలను ఆవిష్కరించి మేడే ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యులు క్రిష్ణ, ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి జగన్నాథం మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న బీజేపీ ప్రభుత్వాన్ని సాగనంపేందుకు ఐక్యమత్యంతో పోరాడాలని సూచించారు. కార్యక్రమంలో పార్టీలు, సంఘాల నాయకులు ఉమాదేవి, రాజు, గఫూర్‌మియ్యా, రాముడు, మునిస్వామి, దూళ్ల భాస్కర్, రాముడు, తిమ్మప్ప, మధు, మద్దిలేటి, బుడ్డప్ప పాల్గొన్నారు.

● గూడూరు: మేడే ఉత్సవాలను పట్టణంగా ఘనంగా నిర్వహించుకున్నారు. పాత బస్టాండ్ సెంటర్‌లో సీపీఎం జెండా విష్కరణకు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి కేవీ నారాయణ హాజరయ్యారు. కార్యక్రమంలో సీపీఎం కోడుమూరు డివిజన్ కార్యదర్శి మోహన్, నాయకులు కే.రాజశేఖర్, ఆదిలక్ష్మి, గుంటప్ప, రత్నమ్మ పాల్గొన్నారు. అలాగే సీపీఐ మండల కార్యదర్శి బీడీల శ్రీనివాసులు ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు.

● గూడూరు రూరల్: మండల పరిధిలోని కె.నాగలాపురం బస్టాండ్ ఆవరణలో మే డే వేడుకలను సీఐటీయూ నాయకులురంగన్న, గోపాల్‌రెడ్డి, సురేష్, హమాలీ, ఆటో కార్మికులు ఘనంగా నిర్వహించుకున్నారు.

● సి.బెళగల్: స్థానిక డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహ ఆవరణంలో జరిగిన మేడే ఉత్సవాల్లో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కృష్ణ, సహాయక కార్యదర్శి మల్లికార్జున, తాలూకా కార్యదర్శి రాజు, హమాలీ యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

● పాణ్యం: స్థానిక బస్టాండ్‌లో సీఐటీయూ మండల కార్యదర్శి భాస్కర్ యూనియన్ జెండాను ఎగరవేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు ప్రతాప్, శ్రీనివాసరావు, సుబ్బరాయుడు, నాగరాజు, బషీర్ భూపాల్, శ్రీరాములు, శ్యామల పాల్గొన్నారు.

● కల్లూరు: మండల వ్యాప్తంగా మేడే ఉత్సవాలను కార్మికులు ఘనంగా నిర్వహించుకున్నారు. ఉలిందకొండ, పందిపాడు, పెద్దపాడు, దూపాడు, లక్ష్మిపురం, చెట్లమల్లాపురం గ్రామాల్లో సీఐటీయూ మండల కార్యదర్శి కె.మధు, సీపీఎం జిల్లా కార్యవర్గం సభ్యులు జి.రామకృష్ణ కార్మిక యూనియన్ల జెండాలను ఆవిష్కరించారు.

● ఓర్వకల్లు: మండలంలో కార్మిక దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. సీపీఎం ఆధ్వర్యంలో ఓర్వకల్లు, కేతవరం, శకునాల, నన్నూరు, ఉయ్యాలవాడ, హుసేనాపురం, సోమయాజులపల్లె గ్రామాలలో పార్టీ జెండాలను ఆవిష్కరించారు. సీపీఐ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ఓర్వకల్లులో జెండాను ఎగురవేశారు. ఆయా కార్యక్రమాల్లో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి నాగన్న, సీపీఐ మండల కార్యదర్శి రమేష్, సీఐటీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు శ్రీధర్, షాజాహాన్ తదితరులు పాల్గొన్నారు.



పాణ్యంలో జెండా ఎగరవేస్తున్న సీఐటీయూ మండల కారదర్శి భాస్కర్

● గడివేముల: స్థానిక కొత్త బస్టాండు ప్రాంతంలో మేడే వేడుకలు కార్మికులు ఘనంగా నిర్వహించుకున్నారు. వేడుకల్లో సీఐటీయూ నాయకులు ఎల్లసుబ్బయ్య, నాగమణి, వసుంధరమ్మ, ఆశా, శ్యామలమ్మ, మేరమ్మ, గోకర్‌సా, హుసేన్‌సా పాల్గొన్నారు.

● కర్నూలు (న్యూటౌన్): ఈ తాండ్రపాడు గ్రామంలో మే డే సందర్భంగా కార్మికులతో కలిసి సీపీఎం నాయకులు నారాయణ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రమజీవులు కష్టాన్ని నమ్ముకుని జీవిస్తున్నారని వారి అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బాలపీర పాల్గొన్నారు.

మహారాజశ్రీ కర్నూలు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టులో
I.P.No. 71/2022
దూదేకుల కమాల్ ... అర్జీదారు
(ఎదురి)
పెద్దపూల నాగరాజు వగైరా
... రెస్పాండెంట్లు
జనరల్ నోటీసు
కర్నూలు జిల్లా, ఓర్వకల్లు మండలం, నన్నూరు గ్రామ ప్రజలకు తెలియజేయడమేమనగా పై నంబరు I.P. లో అర్జీదారు అయిన దూదేకుల కమాల్ తండ్రి దూదేకుల అల్లాబకాష్, ఇంటి నెం. 9-20, నన్నూరు గ్రామం, ఓర్వకల్ (మం), కర్నూలు జిల్లా. అను నతడు తనను దివాళా దారుగా తీర్మానించమని కోరుతూ పై కోర్టులో దివాళా అర్జీ దాఖలు చేసినాడు. ఇందులో ఎవరికైనా ఆక్షేపణ ఉన్న 16-06-2023వ తేదీ పగలు 10.30 గంటలకు పై కోర్టులో హాజరై తెలుసుకొనవలెను. లేని యెడల పరోక్షమున విచారించి తీర్మానింపబడును.
కోర్టు వారి ఉత్తర్వు మేరకు
వై.ప్రకాష్‌రెడ్డి, కె.అనసూయ
అర్జీదారుపరం అడ్వకేట్లు, కర్నూలు.
సెల్: 99490 79234